

www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 4, ఫిబ్రవరి 2026 పేజీలు:4

# చేజారింది!

- అధికార పార్టీ అభ్యర్థులమే.. కానీ స్వతంత్రులమయ్యాం!
- బీ ఫామ్స్ సమయానికి ఇవ్వక గుర్తును కోల్పోయిన కాంగ్రెస్ అభ్యర్థులు
- పార్టీ సింబల్స్‌కు బదులు స్వతంత్రులుగా మారిన వైనం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్) -ఫిబ్రవరి 3:-ఫిబ్రవరి 3:

వనపర్తి మున్సిపాలిటీలో కౌన్సిలర్ అభ్యర్థులుగా నామినేషన్ వేసిన ఇద్దరు అభ్యర్థులు నిర్దేశించిన సమయానికి పార్టీ బీఫామ్స్ అందజేయడంలో వెనకబడడం తో పార్టీ సింబల్ కు నోచుకోకుండా పోయారు. రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థులుగా టికెట్లు కేటా యించేందుకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డిలు గత కొన్ని రోజులుగా కసరత్తు ప్రారంభించి చివరి సమయంలో అభ్యర్థులకు బీఫార్మ్స్ అందజేయడంలో ఆలస్యం చేయడం వల్ల అధికార పార్టీ సింబల్ కోల్పోయి స్వతంత్ర అభ్యర్థులుగా మిగిలిపోయారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన ఇరువురు అభ్యర్థులు ౨౫వ వార్డు నుంచి పోటీ పడడంతో వారిని ఒప్పించి బీఫార్మ్స్ ఇచ్చే లోపు సమయం దాటిపోయింది. ౨౫వ వార్డు నుంచి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, మాజీ జెడ్పిటిసి వెంకటయ్య యాదవ్ కోడలు లక్ష్మి పోటీపడ్డారు. లక్ష్మి ని ఏడవ వార్డుకు వెళ్లాలని సూచించినప్పటికీ ఆమె వెళ్లకపోవడంతో ఆమె స్థానంలో మాజీ కౌన్సిలర్ నక్క రాములు సతీమణికి సుజాతకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించారు. అదే సమయంలో ౨౫వ, వార్డు నుంచి కదిరే రాములు యాదవ్ కు బి ఫామ్స్ అందించినప్పటికీ సమయం దాటిపోవడంతో అధికారులు పార్టీ గుర్తులు కేటాయించేందుకు తిరస్కరించారు. ఈ మేరకు వారిద్దరికీ అధికార పార్టీ సింబల్ చేతి గుర్తుకు బదులు స్వతంత్ర అభ్యర్థులుగా రావడంతో చేదు అనుభవం ఎదురయింది.

# ముల్కనూర్‌లో మద్యం సిండికేట్

## బెల్ట్ షాపులే వైన్స్ షాపులుగా నిర్వహిస్తున్న వైనం

### గ్రామాలను మింగేస్తున్న బెల్ట్ షాపులు - మూగబోయిన అధికారులు?



భీమదేవరపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్)-ఫిబ్రవరి 3:

మండలంలోని ముల్కనూరులో మద్యం మాఫియా రాజ్యమేలుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రంలో మూడు వైన్స్ షాపులు ఉన్నప్పటికీ, వాటిలో ఒక వైన్స్ షాపు నేరుగా వినియోగదారులకు కాకుండా పూర్తిగా గ్రామాల్లోని బెల్ట్ షాపులకు మాత్రమే మద్యం సరఫరా చేస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో ఎమ్మార్పీకి మించి అధిక ధరలకు మద్యం విక్రయాలు మిగతా 2లో..

# జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం



- 11వ 15 వ వార్డులో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి గడప గడప ప్రచారం

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఫిబ్రవరి 3:

స్థానిక మున్సిపల్ ఎన్నికల ప్రచారం 11వ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, 15వ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బొమ్మనబోయిన సుజాత వెంకన్న వార్డులో కాంగ్రెస్ హోరు ప్రచార జోరు ఊపందుకుంది. ఎన్నికల ప్రచారంలో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మిగతా 2లో..



# జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం





(మొదటి పేజీ తరువాయి)

గడప గడప ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ప్రజల నుండి విశేష స్పందన కనిపించింది. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ వార్డు లు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఆమె కోరారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా వార్డులో అనేక సమస్యలు నెలకొన్నాయని, ఆమె పేర్కొన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే, ప్రజలకు ఇచ్చిన హామీలను ఎన్ని అడ్డంకులు వచ్చినా నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని ఆమె తెలిపారు. దానిలో భాగంగానే ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు తెలంగాణ మహిళా మణులకు ఉచిత బస్సు సౌకర్యం, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, రైతు భరోసా రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, సన్నాలకు 500 బోనస్ , రేషన్ కార్డ్ పేదలకు సన్న బియ్యం పంపిణీ, ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు వడ్డీ లేని రుణాలు, క్యాంటీన్లు అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. కావున వార్డు ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను గుర్తించి కాంగ్రెస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించి, మున్సిపల్ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## టేకులపల్లిలో నాటు సారా పట్టివేత

టేకులపల్లి, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 3:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కొత్తతండా, బొమ్మనపల్లితండా, బిల్లుడుతండా, లచ్యతండా, టేకులపల్లి గ్రామాల్లో కొత్తగూడెం జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం తనిఖీలు చేశారు. ఎక్సైజ్ ఎస్ఐ గౌతమ్ మాట్లాడుతూ.. టేకులపల్లి మండలంలో చేపట్టిన సోదాల్లో 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని భూక్యా ఉష, లావుడ్య అంకి అనే మహిళలపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సోదాల్లో సిబ్బంది వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్, పార్థసారథి పాల్గొన్నారు.

## ముల్కనూరులో మద్యం సిండికేట్

(మొదటి పేజీ తరువాయి)

సాగుతుండటంతో పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నాయి. మద్యం మత్తులో కుటుంబ పెద్దలు బానిసలవు తుండటంతో గృహ కలహాలు పెరుగుతున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే తరహా పరిస్థితి కొత్తకొండ ప్రాంతంలోనూ కొనసాగుతోందని, వైన్స్ నిర్వాహకులు కలిసి సిండికేట్‌గా మారి గ్రామాలను మద్యం మత్తులో ముంచుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. అక్రమ విక్రయాలపై ప్రశ్నించే వారే



నోరు మూసుకుంటున్నారన్న ఆరోపణలు పరిస్థితి తీవ్రతను చాటుతున్నాయి. చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు మౌనంగా ఉండటంతో మద్యం మాఫియాకు అడ్డుకట్ట పడడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, బెల్ట్ షాపులకే పరిమితమైన వైన్స్ షాపుపై కఠిన చర్యలు తీసుకుని మద్యం సిండికేట్‌ను ఛేదించాలని మండల ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

## బీఆర్ఎస్ సీపీఎం కూటమి అభ్యర్థుల జాబితా విడుదల

- బీఆర్ఎస్ 23 స్థానాలు, సీపీఎం ఎనిమిది స్థానాల్లో పోటీ

ఖమ్మం రూరల్, (నేటి ఫోకస్ న్యూస్)-ఫిబ్రవరి 3:

ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీకి సంబంధించిన బీఆర్ఎస్ సీపీఎం కూటమికి సంబంధించిన అభ్యర్థుల పేర్లను ఆ పార్టీ నేతలు మంగళవారం అధికారికంగా విడుదల చేశారు. నామినేషన్ ఉప సంహరణ గడువు ముగిసిన అనంతరం తుది జాబితాను వారు ప్రకటించారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 32 వార్డులు ఉండగా 15వ వార్డు ఏకగ్రీవం కావడంతో మిగిలిన 31 వార్డులకు ఎన్నికలు అనువార్యం అయ్యాయి. వీటిలో బీఆర్ఎస్ పార్టీ 23 స్థానాల్లో పోటీ చేస్తుండగా సీపీఎం మిగిలిన ఎనిమిది స్థానాల్లో పోటీలో నిలిచింది. 1వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా దుంపల నాగరాజ్, 2వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా పల్లపు సంధ్య, 3వ వార్డు సిపిఎం అభ్యర్థిగా మేడబోయిన నాగమణి, 4వ వార్డు అభ్యర్థిగా బీఆర్ఎస్ అభ్యర్థి చీరాల రమణ, 5వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మోహన్, 6వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి ఇంజన్ మాలతి, 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం నాగయ్య, 8వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బెందు జ్యోతి, 9వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కొట్టి రమాదేవి, 10వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా పెరుమల్లపల్లి మరియమ్మ, 11వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి రమాదేవి, 12వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి మేకల సత్యనారాయణ, 13వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా కొత్తపల్లి విశ్వేశ్వరరావు, 14వ వార్డు సిపిఎం అభ్యర్థిగా మేడపల్లి వెంకన్న, 16వ వార్డు సిపిఎం అభ్యర్థిగా పగిళ్లపల్లి ఉపేందర్, 17వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా కర్లపూడి ఇందిరా, 18వ వార్డు సిపిఎం అభ్యర్థిగా పొన్నెకంటి బాలమ్మ, 19వ వార్డు సిపిఎం అభ్యర్థిగా ధనియాకుల మల్లిక, 20వ వార్డు సిపిఎం అభ్యర్థిగా గుది మల్లయ్య, 21వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా బత్తిని మంగమ్మ, 22వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి గూడా సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రణయ్ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంఆర్పీఎస్ నేతలు...!!

### - ప్రజా ఉద్యమాల్లో ముందుండాలని లక్ష్మణ్ మాదిగ సూచన



మేడ్చల్, ఫిబ్రవరి 3 (నేటి ఫోకస్ న్యూస్ ): ప్రజా ఉద్యమాలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ మరింత ముందుకు వెళ్లాలని ఎంఆర్పీఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ తెలిపారు.ప్రణయ్ మాదిగ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ,ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్,జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు అంజి మాదిగ,సీనియర్ జర్నలిస్టులు సంతోష్ తదితరులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ బాటలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న ప్రణయ్ మాదిగ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా ఉద్యమాలను చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షులు బండారి సాయి మాదిగ , సీనియర్ జర్నలిస్ట్ యెల్ల సంతోష్ ,సురేష్ , కందుకూరి ప్రశాంత్, మరియు మేడిపల్లి నివాసకులు కూతాడి సంపత్ , రాజు ,తుడుం శ్రీనివాస్ , బక్కని కుమార్ , శశాంక్ , ప్రశాంత్ మరియు కార్యక్రమంలో ఎం జె ఎఫ్ నాయకులు ఎంఆర్పీఎస్ నాయకులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## వనపర్తి, పెబ్బేర్ మునిసిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

### -నేతలు చిన్నారెడ్డి, మేఘారెడ్డి, శివసేనారెడ్డి.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: మునిసిపల్ ఎన్నికల్లో వనపర్తి, పెబ్బేరు మునిసిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డిలు ఆశాభావం వ్యక్తం చేశారు. పై రెండు మునిసిపాలిటీలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులకు వారు మంగళవారం బి ఫాన్స్ అందజేశారు. వనపర్తిలో 33 వార్డుల్లో, పెబ్బేరులో 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అఖండ విజయం సాధిస్తారని తెలిపారు. ప్రజలు ప్రతిపక్షాలను నమ్మే పరిస్థితిలో లేరని గత పదేళ్ల కాలం ప్రతిపక్ష నాయకులే బాగుపడ్డారు తప్ప ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. అనంతరం వనపర్తి 33 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ లకు బి ఫామ్ అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వాగులే లక్ష్యంగా ఇసుక మాఫియా దోపిడీ... నిబంధనలకు తూట్లు!



నేటి ఫోకస్ న్యూస్ భీమదేవరపల్లి

మండలంలోని ముల్కనూరు గ్రామ పరిధిలో ఇసుక మాఫియా వాగులనే టార్గెట్‌గా చేసుకుని విచ్చలవిడిగా దోపిడీకి పాల్పడుతోంది. అనుమతులు లేకుండా వాగుల నుంచి ఇసుకను కడిగి, కుప్పలు కుప్పలుగా అక్రమంగా నిల్వ చేస్తూ బహిరంగంగానే వ్యాపారం సాగిస్తున్నారు. నాణ్యతలేని ఇసుకను గృహ అవసరాల పేరిట అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమార్కులు ప్రజలను నిలువునా దోచుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరించడం గమనార్హం. ఇది నిర్లక్ష్యమా..? లేక అక్రమాలకు అండదండలా..? అనే అనుమానాలు ప్రజల్లో బలంగా వ్యక్తమవుతున్నాయి. వాగుల్లో ఇసుకను విచ్చలవిడిగా తవ్వడం వల్ల భూగర్భ జలాలు తగ్గిపోతాయని, నీటి నిల్వలు నశించి వ్యవసాయ భూములు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు పండకపోతే భవిష్యత్‌లో తాగునీటి సమస్యలు తప్పవని హెచ్చరిస్తున్నా... అక్రమ ఇసుక మాఫియాకు ఇవేవీ పట్టనట్టు గా వ్యవహారం కొనసాగుతోంది. అధి కారులు ఇప్పటికైనా మేల్కొని అక్రమ ఇసుక నిల్వలు, అక్రమ రవా ణాపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ప్రజా ఆందో ళన మరింత తీవ్రతరం అవుతుందని హెచ్చరిస్తున్నారు.





## పదోన్నతి పై బదిలీ.. ఘనంగా వీడ్కోలు.

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:



పెద్దమందడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్న ఓం ప్రకాష్ సబ్ యూనిట్ ఆఫీసర్ పదోన్నతి పై ఆత్మకూరుకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా వైద్య సిబ్బంది శాలువ, పూలమాలలతో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ మంజుల మాట్లాడుతూ..ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 7 సంవత్సరాలకు పైగా హెల్త్ సూపర్వైజర్ గా విధులు నిర్వహించారని, పదోన్నతి పై వెళ్తున్న సందర్భంగా విధి నిర్వహణలో చేసిన అయన సేవలు ఎప్పుడుగుర్తుంటాయని ఆమెసూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్విని,వైద్య సిబ్బంది,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ప్రెస్ క్లబ్ కు భవనం నిర్మించండి

### పరమేశ్వర్ రెడ్డిని కోరిన క్లబ్ నూతన కమిటీ

ఉప్పల్ ,ఫిబ్రవరి 3 (నేటి ఫోకస్ న్యూస్)



ఉప్పల్ ప్రెస్ క్లబ్ కు భవనాన్ని నిర్మించాలని క్లబ్ ప్రతినిధులు కోరారు.ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రతినిధులు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి నూతన కమిటీ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు.మీడియా సమావేశాలు, ఇతర కార్యక్రమాలునిర్వహించుకునేలా అనువైన భవనాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డిని క్లబ్ ప్రతినిధులు కోరారు.ప్రతినిధుల కోరిక మేరకు పరమేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి చెప్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# పరీక్ష లో సమయంలో ఒత్తిడికి లోను కావద్దు

**ఇష్టంగా చదవండి..అర్థంచేసకుని రాయండి**

**చదువు పేదరికాన్ని జయించే శక్తి ఇస్తుంది**

**విద్యార్థులకు వసతులు కల్పనలో నిర్లక్ష్యం వద్దు**

**బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీధర్**

**నల్లగొండ,ఫిబ్రవరి3(నేటి ఫోకస్ న్యూస్):**
పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా ఇష్టంగా చదవాలని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఈ శ్రీధర్ అన్నారు. బీసీ గురుకుల, హాస్టల్ విద్యార్థులకు 8వ తరగతి నుంచే ఇంగ్లీష్ లో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించాలని అధ్యాపకులకు సూచించారు.  మంగళవారం నల్లగొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ హాస్టల్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్స్, గురుకుల విద్యాసంస్థల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల్లో వెనుకబడటానికి ప్రధాన కారణం ఇంగ్లీష్ భాషపై సరైన అవగాహన లేకపోవడమేనని పేర్కొన్నారు.విద్యార్థుల్లో చిన్న తరగతుల నుంచే రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ స్కిల్స్‌ను పెంపొందించేలా శిక్షణ ఇవ్వాలని సూచించారు. 8 వ తరగతి నుంచే ఇంగ్లీష్‌పై పట్టు సాధిస్తే టెన్త్, ఇంటర్ దశలో పరీక్షల భయం తగ్గి మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని తెలిపారు.

సందర్భంగా ప్రైవేట్ పాఠశాలలతో పోలిస్తే గురుకుల విద్యా విధానం మెరుగైనదని ప్రిన్సిపల్ సెక్రటరీ స్పష్టం చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన వాతావరణం, నాణ్యమైన బోధన, వ్యక్తిగత శ్రద్ధ లభిస్తోందని అన్నారు.గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థుల అకడమిక్ ప్రగతితో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం జరుగుతోందని, ఈ విధానాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. మహాత్మా జ్యోతిరావు పూలే సెక్రెటరీ బడుగు సైదులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంగ్లీషు, మ్యాథ్స్ శిక్షణ,  ప్రత్యేక తరగతులు నిర్వహించి భవిష్యత్తులో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ లో విజయం సాధించేలా తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఆహార పదార్థాలు కల్తీ జరగకుండా సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు . పేరెంట్స్ మీటింగ్ తప్పక పెట్టాలని , సొంత బిల్డింగ్ ఉన్న హాస్టల్లో మౌలిక సదుపాయాలు కావలసిన రిపేరు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి ఏ సంజీవ, ఉమ్మడి జిల్లాల ఆర్ సి వో స్వప్న , సంబంధిత శాఖాధికారులు, హాస్టల్ ఆఫీసర్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

# పదేళ్ల పాటు నిరుద్యోగుల ఉసురుపోసుకున్న బిఆర్ఎస్

**కాంగ్రెస్ వచ్చాకే నియామకాలు చేపట్టిన సిఎం రేవంత్**

**బిఆర్ఎస్ దొంగ ఏడుపులపై మండిపడ్డ ఎమ్మెల్సీ బల్మూరి**

**హైదరాబాద్,ఫిబ్రవరి3(నేటి ఫోకస్ న్యూస్):**
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి.. కాంగ్రెస్ పార్టీని గెలిపించింది నిరుద్యోగులేనని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కొలువుల పండగ ఎలా జరిగిందో తెలంగాణ యువతకి తెలుసునన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు ఎందుకు ఇచ్చామంటే యువతకి భరోసా కల్పించేందుకేనని వివరించారు. నోటిఫికేషన్స్ ఇస్తే కొలువు వస్తుందనే భరోసా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుద్యోగులకు కల్పించామని చెప్పారు. మంగళవారం నాడు నాంపల్లిలోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విలేకర్లతో మాట్లాడుతూ.. కేటీఆర్ 10 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రభుత్వ ఉద్యోగాలను అంగట్లో సరకులు అమ్మి నట్టు అమ్మారని విమర్శించారు. 10 ఏళ్లలో నిరుద్యోగులను బాధపెట్టిన బీఆర్ఎస్ నేతలు.. ఇప్పుడు సానుభూతి చూపిస్తున్నారంటూ ఆ పార్టీ నాయకులపై మండిపడ్డారు బల్మూరి వెంకట్. వాళ్లకి చిత్తశుద్ధి ఉంటే 10 ఏళ్లలో అమ్ముకున్న ఉద్యోగాలపై స్పష్టత ఇవ్వాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రం.. కేసీఆర్, కేటీఆర్ గడీ కాదన్నారు. తాజాగా టీజీపీఎస్సీ వన్ టైమ్ పాస్ వర్డ్ రిజిస్టార్లు ప్రాసెస్ చేస్తుందని వివరించారు. పోలీస్ శాఖలో రిక్రూట్‌మెంట్ చేస్తామంటూ.. ఇప్పుడు ఎవరిని రెచ్చగొట్టటానికి ప్రయత్నం చేస్తున్నా రంటూ కేటీఆర్‌ను కాంగ్రెస్ ఎమ్మెల్సీ సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగాలపై సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే భారీ ప్రకటన చేస్తారని చెప్పారు.

# మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ అధికారం

**కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్లాలి**

**కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 03:**
మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ వైఫల్యాలను అభ్యర్థులు గడపగడపకు ప్రచారం చేయాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో మున్సిపల్ బరిలో ఉన్న బిఆర్ఎస్ 22 మంది అభ్యర్థులకు బీఫాం లు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు పార్టీ అధికార బీఫాంలు అందజేయడం వల్ల అధికారికంగా పార్టీ అభ్యర్థులుగా గుర్తింపు పొందుతున్నారు. పార్టీ అధినేత కెసిఆర్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారం మరింత ఉధృతం చేస్తామన్నారు అభ్యర్థులు వార్డులలో ఇంటింటికి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా సమస్యల పరిష్కారం బిఆర్ఎస్ తోనే సాధ్యం అని అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలన్నారు. కల్వకుర్తి మున్సిపాలిటీ టిఆర్ఎస్ అభ్యర్థులు....

1వ వార్డు సూర్య ప్రకాష్ రావు, 2వ వార్డు సువర్ణ దేవేందర్, 3వ వార్డు రాము నాయక్,4వ వార్డు సుశీల గోపాల్ నాయక్, 5వ వార్డు సిరియల్, 6వ వార్డు పద్మ సురేష్, 7వ వార్డు ఇందు మల్లేష్,8వ వార్డు భాగ్యలక్ష్మి బాలయ్య, 9 వ వార్డు శిరీష రామకృష్ణ, 10 వ వార్డు తహేర్ అలీ,11 వ వార్డు చింత రవి, 12 వ వార్డు రవీందర్ రెడ్డి, 13 వ వార్డు రామస్వామి, 14 వ వార్డు మంజుల మధు,15 వ వార్డు తలసాని సౌజన్య జనార్దన్ రెడ్డి, 16వ వార్డు ఎడ్మ రాధిక సత్యం, 17 వ వార్డు ఆబిద్ ఖాన్, 18 వ వార్డు షాహిన సుల్తానా అబ్దుల్ ఖాదర్,19 వ వార్డు ఎండి షాహిద్, 20 వ వార్డు ఎడ్మ మంజుల భోజిరెడ్డి,21 వ వార్డు గోరటి శివశంకర్, 22 వ వార్డు వివేకానంద లకు ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి  మాజీ ఎమ్మెల్యే బీఫాములను అందజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, శ్రీశైలం మండల పార్టీ అధ్యక్షులు విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఖరారు

**--మున్సిపల్ ఎన్నికలలో పార్టీల అభ్యర్థులు ఖరారు**

**--ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ గడువు**

**కల్వకుర్తి , నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 03:**
మున్సిపాలిటీలోని 22 వార్డులకు గాను నామినేషన్ల ఉపసంహారణ గడువు మంగళవారంతో ముగిసిందని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ చివరిరోజున 11 మందిహనామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నామినేషన్ల స్వీకరణ ముగిసిన నాటి నుండి ఉపసంహారణ గడువు ముగిసే సరికి 22 మంది అభ్యర్థులు వారి నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు 22 వార్డులలో పోటీచేస్తుండగా, బీజేపీ 21 వార్డులలో, ఎంఐఎం 3 వార్డులలో, సీపీఐ, బీఎస్పీ పార్టీ అభ్యర్థులు 11వ వార్డులో పోటీలో ఉన్నారు. అన్ని వార్డులలో కలిపి 11 మంది స్వతంత్రులతో కలిపి 81 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారన్నారు వారికి ఎన్నికల నిబంధనల మేరకు గుర్తులను కేటాయించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ నేత రాజు యాదవ్



**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ ఫిబ్రవరి 03:**
కల్వకుర్తి పట్టణంలో టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. దీంతో టిఆర్ఎస్ పార్టీ ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో ఇబ్బందులు తప్పవని పట్టణవాసులు చర్చించుకుంటున్నారు. కల్వకుర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాసుల రాజు యాదవ్ మంగళవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ఆయనకు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి శాన్ వాజ్ ఖాన్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్, నాని యాదవ్, పడకండి వెంకటేష్ తదితరులు ఉన్నారు

# ట్రాక్టర్ బోల్తా: నలుగురు కూలీల మృతి

**జగిత్యాల,ఫిబ్రవరి3(నేటి ఫోకస్ న్యూస్):**
జగిత్యాల జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంజరిగింది.  ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ప్రమాదంలో నలుగురు వ్యవసాయ కూలీలు మృతి చెందారు. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో మంగళవారం రాత్రి జరిగింది.

వ్యవసాయ కూలీలు పసుపుకోతకు వెళ్లి తిరిగి వస్తుండగా.. మల్లాపూర్ మండలం ముగిలిపేట వద్దకు రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి నీటి గుంతలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో నలుగురు కూలీలు మృతి చెందగా,

పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# భద్రకాళిని దర్శించుకున్న పవన్ సతీమణి

**వరంగల్,ఫిబ్రవరి3(నేటి ఫోకస్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి విచ్చేసిన అన్నా లెజినోవాకు.. ఆలయ ధర్మకర్త తొనుపునూరి వీరన్న స్వాగతం పలికారు. తొలుత ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయ స్నపన మండపంలో ముఖ్యఅర్చకులు వెంకటనాగరాజ శర్మ, వేదపండితులు ప్రదీప్ కుమార్ శర్మ మహదాశీర్వచనం పలికి.. అమ్మవారి శేషవస్త్రాలు బహూకరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.